భారతదేశ ఆర్థిక వ్యవస్థలో సమస్యలు

1. తలసరి స్థూల జాతీయోత్పత్తిని ____ సూచికగా ఉపయోగిస్తారు.
2. 1986లో ఐక్యరాజ్య సమితి ____డాలర్ల కంటే తక్కువ జాతీయ తలసరి ఆదాయం ఉన్న 144 దేశాలను నిమ్న ఆదాయ దేశాలుగా గుర్తించింది.
3. 1997 ప్రపంచాభివృద్ధి నివేదిక 1995 నాటికి తలసరి స్థూల జాతీయోత్పత్తి ____కు తక్కువగా ఉన్న దేశాలను నిమ్న ఆదాయ దేశాలుగా వర్గీకరించింది.
4. 1995లో భారతదేశ తలసరి ఆదాయం ____
5. పేదరికం __ప్రాంతాల్లో కంటే___ ప్రాంతాల్లో ఎక్కువ.
6. వాడుకలో ఉన్న వేతనాలను ఉద్యోగం లభించని స్థితిని ____ నిరుద్యోగం అంటారు.
7. ____నిరుద్యోగంలో ఉపాంత ఉత్పాదకత శూన్యం లేదా రుణాత్మకం.
8. తెలంగాణ, రాయలసీమలకు ప్రాంతీయ ప్రణాళికలను ____ లో అమలు చేశారు.
9. నిర్మాణ సంబంధ ద్రవ్యోల్బణం ____ లో విజృంభించి ఉంది.
10. ప్రస్తుతం 'అందరికీ ఆరోగ్యం' అనే పథకం (వ్యూహం)____గా మారింది.
11. గృహ అవసరాలను తీర్చడం కోసం ప్రస్తుతం అమల్లో ఉన్న పథకం ____.
12. IRDP అంటే ____.
13. జాతీయాదాయంలోని పెరుగుదల ప్రజల ____ పెంచుతుంది.
14. భారతదేశంలో జీవన పరిమాణం పుట్టుక వద్ద ____సంవత్సరాలు (1993 HDR ప్రకారం)
15. ____ దేశ కరెన్సీని 'డాలర్'గా పిలుస్తారు.
16. ఒకదేశం అభివృద్ధి చెందిన దేశమా? కాదా? అని తెలుసుకోవడానికి ఉపయోగించే ప్రమాణాల్లో ముఖ్యమైంది ____ .
17. NREP అంటే ____.
18. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాల్లో ఎక్కువగా ఉండే నిరుద్యోగ స్థితి ____
19. భారత జాతీయ నమూనా సర్వే ప్రకారం వారానికి ____ గంటల కంటే తక్కువ పనిచేసే వారిని అల్ప ఉపాధి ఉన్న వారిగా గుర్తించారు.
20. ____ పంచవర్ష ప్రణాళికలో 'సమతౌల్య ప్రాంతీ య అభివృద్ధి' అనే విధానాన్ని అవలంబించారు.
21. ఆర్థికాభివృద్ధి సూచిక ప్రకారం మన దేశంలో ____ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది.
22. భారతదేశానికి ____ ద్రవ్యోల్బణం వర్తిస్తుంది.
23. భారీ, మధ్య,చిన్న తరహా ప్రాజెక్ట్‌ల మధ్య దూరాన్ని తగ్గించడానికి ____ పథకాన్ని ప్రవేశ పెట్టారు.
24. RLEGP అంటే ____

జవాబులు

1. సాపేక్ష ఆర్థికాభివృద్ధికి; 2. 350; 3. 765 డాలర్ల; 4. 340 డాలర్లు; 5. పట్టణ, గ్రామీణ; 6. అనిచ్ఛాపూర్వక; 7. ప్రచ్ఛన్న; 8. 1970; 9. లాటిన్ అమెరికా; 10. అట్టడుగు వర్గాల వారికి ఆరోగ్యం; 11. ఇందిరా ఆవాస్ యోజన;12.Integrated Rural Developme -nt Programme; 13. జీవన ప్రమాణాల; 14. 60.8,15. అమెరికా; 16. దేశ తలసరి జాతీయాదాయం; 17. జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం; 18. స్వచ్ఛంద నిరు ద్యోగం; 19. 14; 20. 3వ; 21. పంజాబ్, 22. డిమాం డ్‌పుల్,;23. కమాండ్ ఏరియా అభివృద్ధి (CAD); 24. గ్రామీణ కార్మిక ఉపాధి కల్పన కార్యక్రమం.

ముఖ్య ప్రశ్నలు

4 మార్కులు:

1. అభివృద్ధి చెందిన, తక్కువ అభివృద్ధి చెందిన దేశాల మధ్య భేదాన్ని గుర్తించండి?
2. దారిద్ర్య రేఖను నిర్వచించండి? సంపూర్ణ, సాపేక్ష పేదరిక భావనలను వివరించండి?
3. విభిన్న ద్రవ్యోల్బణ భావనలను వివరించండి? భారతదేశానికి సంబంధించి నిర్మాణ సంబంధమైన ద్రవ్యోల్బణ భావనకు ఉపయోగముందో లేదో పరిశీలించండి?

2 మార్కులు:

1. అనిచ్ఛాపూర్వక, స్వచ్ఛంద నిరుద్యోగాల మధ్య భేదాన్ని తెలపండి?
2. ఉపాధిని పెంపొందించడానికి ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను తెలపండి?
3. ప్రాంతీయ అసమానతలకు కారణాలేమిటి?

1 మార్కు

1. పేదరికం అంటే ఏమిటి?
2. ఆర్థిక వ్యవస్థను పీడిస్తున్న ముఖ్య సమస్యలేవి?
3. మానవాభివృద్ధి సూచిక అంటే ఏమిటి?